వాయిస్

హైదరాబాద్
బుధవారం 7 అక్టోబరు 2026

# గుప్పెడు మందితో మొదలై....లక్షలాది భక్తుల కొంగుబంగారమై..

# విరాజిల్లుతున్న కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం

**దసరా నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన అమ్మవారి ఆలయం**

**ఈనెల 11 నుండి 20 వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు**

**10 రోజులు 10 అధ్యాత్మిక అనుభూతులు**

**భవానీ మాలాధారణ నుండి దాండియా వరకు...**

**భక్తి, సేవ, సంప్రదాయాల అపూర్వ సంగమం**

**భవానీ దీక్షాపరులతో కిటకిటలాడనున్న మహాక్షేత్రం**

**అమ్మ దర్శనమే కాదు...అన్న ప్రసాదం హైలైట్**

**ఏడాది పొడువునా ప్రత్యేక పూజలు, సందడితో భక్తి భావాన్ని పెంపొందిస్తున్న నిర్వాహకులు**

**బండి పర్యవేక్షణలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు షురూ...**

**స్పెషల్ అట్రాక్షన్ గా ఆధ్యాత్మిక వేడుక దాండియా**

**భక్తులారా...భారీగా తరలిరావాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు**



కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం....సరిగ్గా 16 ఏళ్ల క్రితం అంటే 2010 జూన్ 17న శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య చేతుల మీదుగా ప్రతిష్ఠించిన మహా పుణ్యక్షేత్రం. గుప్పెడు మందితో మొదలైన అమ్మవారి దర్శనం ... నేడు లక్షలాది మంది భక్తుల విశ్వాస క్షేత్రంగా విరాజిల్లుతోంది. 16 ఏళ్ల క్రితం బండి సంజయ్ కుమార్ సంకల్ప బలంతో కొలువైన ఈ దేవాలయం దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతూ జిల్లా ఎల్లలు దాటి ఇతర రాష్ట్రాలకు, దేశ సరిహద్దులను దాటి వివిధ భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారమైంది. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా...కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా...దీక్ష తీసుకున్న వారికి ధైర్యంగా... భక్తులకు ఆత్మీయ తల్లిగా...మహాశక్తి అమ్మవారిని భక్తులు కొలుస్తున్నారు. “అమ్మ దగ్గరకు వచ్చాను... అంతా అమ్మ చూసుకుంటుంది.” అనే విశ్వాసం భక్తుల హృదయాల్లో నిలిచింది. ఈ పుణ్య క్షేత్రం ఏడాది పొడువునా ప్రత్యేక పూజలందుకుంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అలరారుతూనే ఉంది. ఇక దసరా నవరాత్రులు ఇక్కడ హైలైట్ గా నిలిచాయి. విజయవాడ దుర్గమ్మ ఆలయ ఉత్సవాలను తలపించేలా దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకత.

### బండి పర్యవేక్షణలో దసరా ఉత్సవాల ఏర్పాట్లు షురూ...

ఈ ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుడికి కేవలం దర్శనం మాత్రమే కాదు...భక్తి అనుభూతి... సేవా స్పర్శ... సంప్రదాయ వైభవం... కుటుంబ ఆత్మీయతను అందించే ఆధ్యాత్మిక క్షేత్రంగా మహాశక్తి దేవాలయం తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. మరో మూడు రోజుల్లో ఈ మహిమాన్విత క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలు ఆరంభం కాబోతోండటంతో భక్తులందరి దృష్టి ఈ క్షేత్రంపైనే ఉంటుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఆలయ నిర్వాహకులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యవేక్షణలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

### భవానీ దీక్షాపరులతో కిటకిటలాడనున్న మహాక్షేత్రం

శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్టించిన తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాలు గుప్పెడు మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలాధారణ గావించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. వేలాది మంది భవానీ దీక్ష తీసుకుని అమ్మవారి సేవలో తరిస్తున్నారు. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య రెట్టింపైంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష... మండల దీక్ష... నవరాత్రి దీక్ష... ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే... “అమ్మవారి ఆశీస్సులు పొందాలి... అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి.” అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.

### అమ్మ దర్శనమే కాదు...అన్న ప్రసాదం హైలైట్

అన్నదానం... ఇక్కడ ఒక సేవ కాదు, ఒక సంప్రదాయం. మహాశక్తి సన్నిధిలో అన్నదానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ శ్రీ మహాశక్తి ఆలయానికి వచ్చే భక్తులందరికీ ప్రతినెల సంకట హర చతుర్థి రోజున షడ్రుచులతో రుచికరమైన అన్నప్రసాదాలు వడ్డిస్తున్నారు. ఆరోజు వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని భుజిస్తుంటారు. దసరా నవరాత్రి ఉత్సవాలు జరిగినన్ని రోజులు ఇక్కడ అమ్మవారిని దర్శించుకునే వేలాది మందికి రుచికరమైన భోజనం వడ్డిస్తారు. ఎంతమంది వచ్చినా సరే.... చిట్ట చివరి వరుసలో కూర్చున్న ఆఖరి భక్తుడికి సైతం లేదనకుండా ఆప్యాయతతో భోజనం వడ్డించడం ఇక్కడి ప్రత్యేకత. చిట్టచివరి వరుసలో కూర్చున్న భక్తుడి వరకు అదే శ్రద్ధ... అదే రుచి... అదే ఆత్మీయత లభిస్తోంది. భక్తుడు అమ్మవారిని దర్శించుకుని బయటకు వెళ్లేటప్పుడు “అమ్మను చూశాం” అనే అనుభూతితో పాటు “అమ్మ ప్రసాదం తిన్నాం” అనే తృప్తితో వెళ్లేలా అన్నదానాన్ని నిర్వహిస్తుండటం ఇక్కడి విశేషం.

### ఏడాది పొడువునా అధ్యాత్మిక కార్యక్రమాలతో అలరారుతున్న పుణ్యక్షేత్రం

మహాశక్తి దేవాలయంలో నవరాత్రులు మాత్రమే కాదు... ఏడాది పొడవునా ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయి. ఏటా వచ్చే హిందూ పండగులు, పవిత్ర మాసాల సమయంలోనూ ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ఆనవాయితీగా మారింది. ఉగాది పంచాంగ వేడుకలు, భద్రాద్రి తరహాలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహిస్తారు. శ్రావణ మాస వేడుకలు సైతం హైలైట్ గా నిలుస్తాయి. వరలక్ష్మీ వ్రతం సహా శ్రావణ మాసంలో మహిళా భక్తులతో ఆలయం సందడిగా మారుతోంది. వసంత పంచమి సందర్భంగా బాసరను తలపించేలా సామూహిక అక్షరాభ్యాసం కొనసాగుతోంది. మహాశివరాత్రి రుద్రాభిషేకం...సంకటహర చతుర్థి గణేశ్ హోమం... ఆషాఢంలో శాకాంబరి ఉత్సవాలు...నాగుల చవితి సందర్భంగా నాగేంద్రస్వామికి అభిషేకం... గణేశ్ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు...కృష్ణాష్టమి వేడుకలు...దీపావళి వేడుకలు... కార్తీక మాసంలో అయ్యప్పస్వామి పడిపూజ...సంక్రాంతిలో గోదా కళ్యాణం...ద్వాదశి సందర్భంగా తులసీ కళ్యాణం....ఇలా ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి పూజకు ఒక ప్రత్యేక వైభవం ఉంది. ప్రతి భక్తుడికి ఒక ప్రత్యేక అనుభూతి కలుగుతోంది.

### ఆధ్యాత్మిక వేడుక దాండియా మరో హైలైట్

శ్రీ మహాశక్తి ఆలయంలో ఆధ్యాత్మిక వేడుక దాండియా మరో హైలైట్ గా మారనుంది. వినోదంగా కాకుండా పూర్తి భక్తి పారవశ్యంలో నిర్వహించే వేడుకగా దాండియా నిర్వహిస్తున్నారు. కొద్ది మందితో మొదలైన దాండియా... నేడు వేలాది మంది పాల్గొనే భక్తి పారవశ్య కార్యక్రమంగా ఎదిగింది. ఇది కేవలం వినోదం కోసం కాదు. అమ్మవారిని స్మరిస్తూ... భక్తి భావనతో... కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకునే ఆధ్యాత్మిక వేడుకగా దాండియాను ఆలయ నిర్వాహకులు నిర్వహిస్తున్నారు.

### 10 రోజులు 10 పది ఆధ్యాత్మిక అనుభూతులు...

ఈనెల 11 నుండి 20 వరకు అంటే పదిరోజుల పాటు మహాశక్తి ఆలయంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవాలు రోజుకో ప్రత్యేకతను సంతరించుకోనుంది. బాలాత్రిపురసుందరి నుంచి గాయత్రీదేవి వరకు... అన్నపూర్ణ నుంచి మహిషాసురమర్దిని వరకు... లలితాదేవి నుంచి మహాలక్ష్మి వరకు... దుర్గాదేవి నుంచి రాజరాజేశ్వరి వరకు... అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 108 రకాల నైవేద్యం... చండీ పారాయణం...లక్ష్మీ పూజ...సహస్రనామ పారాయణం...చండీ హోమం...భజనలు... సాంస్కృతిక కార్యక్రమాలు...అన్నదానం... ఇవన్నీ కలిసి కరీంనగర్‌లో నవరాత్రి వైభవానికి కొత్త శోభను తీసుకురానున్నాయి.

### భక్తులారా...తరలిరండి

అక్టోబర్ 11 నుంచి 20 వరకు కరీంనగర్ శ్రీ మహాశక్తి దేవాలయం నిర్వహించే నవరాత్రి ఉత్సవాలకు భక్తులందరూ భారీ ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఉత్సవాల్లో పాలు పంచుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపినిచ్చారు. “ఇది కేవలం నవరాత్రి ఉత్సవాలు కాదు. అమ్మను ఆరాధించే పది రోజుల పర్వదినం. భక్తిని అనుభవించే పది రోజుల ఆధ్యాత్మిక ప్రయాణం. మహాశక్తి తల్లిని అక్కున చేర్చుకునే పది రోజుల మహోత్సవం. “అమ్మ దగ్గరకు రండి... అమ్మ ఆశీస్సులు తీసుకెళ్లండి.” అని కోరారు.

# ఓట్ల చోరీకి వ్యతిరేకంగా కరీంనగర్‌లో ఇండియా కూటమి గర్జన

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇందిరా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ**

**ఎన్నికల సంఘంపై ఆరోపణలు.. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్**

**అంబేడ్కర్ కల్పించిన ఓటు హక్కును దొంగిలించే ప్రయత్నం: డా. మేడిపల్లి సత్యం**

**ఎన్నికల సంఘం బీజేపీ అనుబంధ విభాగంగా మారింది: బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**





కరీంనగర్, అక్టోబర్ 6 (వాయిస్ టుడే): ప్రజాస్వామ్య పరిరక్షణ వారంలో భాగంగా కరీంనగర్‌లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు, ఓటర్ల జాబితాలో అక్రమంగా ఓట్ల తొలగింపు జరుగుతోందంటూ ఆరోపిస్తూ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటానికి మద్దతుగా ఇందిరా చౌక్ నుంచి కరీంనగర్ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రం సమర్పించారు. నిరసనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్ ప్రతిరూప దిష్టిబొమ్మలను దహనం చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సంఘం బీజేపీకి యువమోర్చా, మహిళా మోర్చా తరహాలో అనుబంధ విభాగంగా మారిపోయిందని ఆరోపించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, అణగారిన వర్గాలు, తమ హక్కుల కోసం పోరాడలేని ప్రజల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ఓటర్ల జాబితాకు సంబంధించిన పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం గ్రామస్థాయి నుంచి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఈ పోరాటాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఎన్నికల సంఘంలోని ఇతర ఎన్నికల కమిషనర్లను పక్కనపెట్టి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తిని, విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. టీఎన్ శేషన్, జేఎం లింగ్డో వంటి మాజీ ఎన్నికల కమిషనర్లు ఎన్నికల సంఘం ప్రతిష్ఠను పెంచారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఆ సంస్థ విశ్వసనీయతపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ తప్పు చేయలేదని కేంద్ర ప్రభుత్వం భావిస్తే, ఆయనపై స్వతంత్ర విచారణకు ఆదేశించాలని, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇది ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని, దేశ ప్రజల ఓటు హక్కు, ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతకు సంబంధించిన అంశమని అన్నారు. జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

### సుప్రీంకోర్టు ఆదేశాలపై ప్రస్తావన

ఎన్నికల కమిషన్‌లోని నిర్ణయాలు నిబంధనలకు అనుగుణంగా సామూహికంగా, మెజారిటీ ఆధారంగా తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను నాయకులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఎన్నికల సంఘం నిర్ణయాలపై పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ కొంతకాలంగా ఓట్ల చోరీ అంశాన్ని ప్రస్తావిస్తూ వస్తున్నారని, ఇప్పుడు ఈ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని నాయకులు పేర్కొన్నారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును పరిశీలించుకోవాలని, ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో నిర్ధారించుకోవాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, వోడితల ప్రణవ్ బాబు, ఊట్కూరు నరేందర్ రెడ్డి, సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులు అంబటి జోజిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్) జిల్లా కార్యదర్శి జిన్నం ప్రసాద్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని, ఆకారం భాస్కర్ రెడ్డి, ఎం.డి. తాజ్, ముత్యం శంకర్ గౌడ్, సతీష్ యాదవ్, బానోతు శ్రావణ్ నాయక్, ఫహాద్, సృజన్, పంజాల శ్రీనివాస్ గౌడ్, కొరివి అరుణ్ కుమార్, పులి ఆంజనేయులు గౌడ్, జూపాక శ్రీనివాస్, మిల్కూరు వాసుదేవరెడ్డి, వెన్నరాజ మల్లయ్య, గుడికందుల సత్యం, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కల్వల రామ్ చందర్, వెన్నం రజిత రెడ్డి, సుంకరి సంపత్, ఎడ్ల రమేష్, వరాల నర్సింగం, గడ్డం విలాస్ రెడ్డి, నిహాల్, సుకూర్, వంగల విద్యాసాగర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మల్యాల సుజిత్ కుమార్, అబ్దుల్ రెహమాన్, అశోక్ రెడ్డి, చర్ల పద్మ, కుంభాల రాజు కుమార్, బషీరుద్దీన్, జీఎస్ ఆనంద్, స్వప్న శ్రీ, తిరుమల్ రావు, ఇప్ప శ్రీనివాసరెడ్డి, మంత్రి మహేందర్, రామిడి రాజిరెడ్డి, మహేష్, పురుమళ్ల మనోహర్, మాలోతు మహాలక్ష్మి, మామిడి సత్యనారాయణ రెడ్డి, రాచర్ల పద్మ, గడప శ్రీనివాస్, వాసు, మాజీదు అలీఖాన్, అహమ్మద్ అలీ, అంజయ్య గౌడ్, మంద మహేష్, సరిల్లా రతన్ రాజు, షబానా మహమ్మద్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, హాజీ, దిండిగాల మధు, మాదాసు శ్రీనివాస్, మూల కృష్ణారెడ్డి, వైనాల సత్యనారాయణ, గూడెపు సారంగపాణి, ఎంగేల్ రామారావు, కిరణ్, జూపాక సుదర్శన్, అందే శంకర్, ఉప్పరి విశాల్, సాగారపు వెంకటస్వామి, దన్నసింగ్, రూపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కలిముద్దీన్, ముస్తాక్, పెంటశేఖర్, కర్రె పావని, హసీనా, ముల్కల కవిత, చింతల కిషన్, మీ సరమాదేవి, వీరదేవేందర్, ఆసిఫ్, గుంటి స్వప్న, కిరణ్ రెడ్డి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, హస్తపురం తిరుమల, శిల్ప, ఖలీల్, మార్కరాజు, భారీ, అక్బర్, బట్టు వరప్రసాద్, ఇమ్రాన్, జమీల్, ఇమ్రాన్ గని తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**